




ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# జనం ముచ్చట

శుక్రవారం, సెప్టెంబర్ 18, 2026 | తెలంగాణ | పేజీలు : 4



## యాభై ఏళ్లుగా ఉంటున్న ఇళ్లను

# తొలగిస్తే ఊరుకునేది లేదు

## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**పేదల ఇళ్లకు నోటీసులు ఇవ్వడం దుర్మార్గం.. వెంటనే ఉపసంహరించాలి....**

**ఉన్నచోటే ఇళ్లు నిర్మించి ఇవ్వాలి: సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**


ఖమ్మం సిటీ(జనం ముచ్చట):ఖమ్మం నగరంలోని 27వ డివిజన్ శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో సుమారు 50 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లను తొలగించేందుకు నోటీసులు ఇవ్వడాన్ని సీపీఎం తీవ్రంగా వ్యతిరేకించింది. మూడు తరాలుగా అక్కడే నివాసం ఉంటూ కూలీ పనులు, చిన్నచిన్న వృత్తులు చేసుకుంటూ జీవి స్తున్న పేదల ఇళ్లను తొలగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.శ్రీనివాస్ నగర్‌లో కట్టెల మండెల వెనుక ప్రాంతంలో గత ఐదు దశాబ్దాలుగా సుమారు 500 కుటుంబాలు ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నాయని సీపీఎం నాయకులు తెలిపారు. వీరిలో ఎక్కువ మంది రెక్కాడితే గానీ డొక్కాడని పేద కుటుంబాలేనని పేర్కొన్నారు. ఇలాంటి కుటుంబాలకు ఇళ్లు తొలగించాలంటూ ఖమ్మం నగరపాలక సంస్థ అధికారులు నోటీసులు ఇవ్వడం పేదల జీవితాలను సంక్షోభంలోకి నెట్టడమేనని విమర్శించారు.

**మూడు రోజులుగా నిర్వాసితుల ఆందోళనలు....**

బాధిత కుటుంబాలకు మద్దతుగా సీపీఎం గత మూడు రోజులుగా వరుస ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. తొలిరోజు బాధితులతో కలిసి మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి జిల్లా కలెక్టర్‌కు కూడా వినతిపత్రం సమర్పించారు.ఆందోళనల్లో భాగంగా గురువారం అయ్యప్పస్వామి గుడి ప్రాంతం నుంచి శ్రీనివాస్ నగర్‌లోని నివాస ప్రాంతాల వరకు సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. బాధిత పేద కుటుంబాలకు మద్దతుగా

2 లో..





**పేదలపైకి బుల్డోజర్లు వస్తే...**

# నేనే అడ్డంగా నిలబడబడతా

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఇళ్ల కోసం పోరాడుతున్న వారికి ఫోన్‌లో భరోసా**

**న్యాయబద్ధ పోరాటానికి బీఆర్ఎస్ మద్దతు**

**పేదల ఇళ్ల కూల్చివేతలు వెంటనే నిలిపివేయాలి : మాజీ మంత్రి పువ్వాడ డిమాండ్**



2 లో..

ఖమ్మం సిటీ (జనం ముచ్చట): ఖమ్మం నగరంలోని 27వ డివిజన్ పరిధి శ్రీనివాసనగర్‌లో గత ఐదు దశాబ్దాలుగా నివాసం ఉంటున్న కుటుంబాల ఇళ్లకు కూల్చివేతకు సంబంధించిన నోటీసులు జారీ కావడం స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలిచింది. నోటీసుల వ్యవహారంపై అవసరమైతే న్యాయపరమైన పోరాటం చేస్తామని పార్టీ నేతలు ప్రకటించారు.

## యాభై ఏళ్లుగా ఉంటున్న ఇళ్లను

# తొలగిస్తే ఊరుకునేది లేదు

(మొదటి పేజి తరువాయి)

పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.
ర్యాలీ అనంతరం నిర్వహించిన సభకు సీపీఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శివర్గ సభ్యుడు షేక్ సైదులు అధ్యక్షత వహించారు.....

**ఒకవైపు ఇళ్లు ఇస్తామంటూ.. మరోవైపు ఇళ్ల కూల్చివేతలా?**

ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సుమారు మూడు తరాలుగా శ్రీనివాస్ నగర్‌లో నివాసం ఉంటూ కాయకష్టం చేసుకుంటూ జీవిస్తున్న పేదలపై ప్రభుత్వం దమనకాండకు పాల్పడటం సరికాదన్నారు. ఒకవైపు పేదలకు ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటిస్తుండగా, మరోవైపు ఇప్పటికే నివాసం ఉంటున్న పేదల ఇళ్లను కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడం విరుద్ధమైన విధానమని విమర్శించారు.గత ప్రభుత్వాల హయాంలో 58 జీవో కింద కొంతమంది నివాసితులకు పట్టాలు ఇచ్చారని, పట్టాలు పొందిన కుటుంబాలకు ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని ఆయన తెలిపారు. కొంతమంది కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్న సమయం లోనే ఇళ్లను తొలగిస్తామని నోటీసులు ఇవ్వడం పేదలపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.

**ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అడ్డుకుంటాం...**



పేదల ఇళ్లను కూల్చే చర్యలను సీపీఎం పార్టీ అడ్డుకుంటుందని నున్నా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. పేదల పక్షాన ఎర్రజెండా అండగా నిలుస్తుందని, ఒక్క కుటుంబం కూడా అన్యాయానికి గురికాకుండా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.శ్రీనివాస్ నగర్ పేద కుటుంబాలకు ఇచ్చిన తొలగింపు నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులను అక్కడి నుంచి ఖాళీ చేయించకుండా, వారు నివసిస్తున్న ప్రాంతంలోనే ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు.పేదల నివాస సమస్యను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని, దశాబ్దాలుగా అక్కడ నివసిస్తున్న కుటుంబాల జీవన భద్రతను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

**ఈ కార్యక్రమంలో సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి** వై.విక్రమ్,సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యుడు బండారు రమేష్, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యుడు వజేనేపల్లి శ్రీనివాసరావు, డివిజన్ నాయకుడు ఎల్లంపల్లి వెంకట్రావు, వ్యాపార వర్గాల నాయకులు బండారు వీరబాబు, బజ్జూరి రమణారెడ్డి, షేక్ హిమామ్, యర్రా రంజిత్, శీలం వీరబాబు, 3 టౌన్ నాయకులు రంగు హనుమంతచారి, షేక్ మస్తాన్, మహిళా సంఘం 3 టౌన్ ప్రధాన కార్యదర్శి బండారు సునీత తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**ఖమ్మం సిటీ (జనం ముచ్చట):**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్ర గ్రంథాలయం, ఖమ్మంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ, ఖమ్మం చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజని, ప్రజాస్వామ్య పాలనకు సంబంధించిన చారిత్రాత్మక పరిణామాలను స్మరించుకోవడంతో పాటు, ప్రజాస్వామ్య విలువలు, ప్రజల హక్కులు మరియు బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలిపారు.
మహ్మద్ ఖాదర్ బాబా మాట్లాడుతూ, ప్రజలకు విజ్ఞానం మరియు సమాచారాన్ని అందించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. విద్యార్థులు, యువతలో చరిత్ర, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సామాజిక బాధ్యతలపై అవగాహన పెంపొందించేందుకు గ్రంథాలయాలు మరింత చురుకుగా పనిచేయాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల చారిత్రాత్మక పోరాటాలు, త్యాగాలు మరియు ప్రజాస్వామ్య ఆకాంక్షలను నేటి తరానికి చేరవేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుతూ సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. పద్మజ, కార్యాలయ సిబ్బంది, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పాల్గొన్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## పేదలపైకి బుల్డోజర్లు వస్తే...

# నేనే అడ్డంగా నిలబడబడతా



మొదటి పేజి తరువాయి

ఇళ్లకు అధికారులు నోటీసులు అంటించడంతో బుధవారం బాధితులు పెద్ద సంఖ్యలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్‌కు చెందిన న్యాయవాదుల బృందం గురువారం శ్రీనివాసనగర్‌లో పర్యటించారు ఈ సందర్భంగా బాధిత కుటుంబాలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు....

**నిర్వాసితుల ఇళ్ల పత్రాలు, నోటీసుల పరిశీలన...**

లీగల్ సెల్ న్యాయవాదులు బిచ్చల తిరుమలరావు, మేకల సుగుణరావు, కొత్త వెంకటేశ్వరరావు, దిరిశాల కృష్ణారావు బాధితులతో సమావేశమయ్యారు వారి ఇళ్లకు సంబంధించిన పత్రాలు, అధికారులు జారీ చేసిన నోటీసులు, ఇతర వివరాలను పరిశీలించారు.
ఇళ్ల కూల్చివేతకు సంబంధించి అధికారులు అనుసరించాల్సిన చట్టపరమైన విధానాలు, బాధితులకు అందుబాటులో ఉన్న న్యాయపరమైన మార్గాలను న్యాయవాదులు వివరించారు.తమ వద్ద ఉన్న ఇళ్లకు సంబంధించిన పత్రాలు, పన్ను రశీదులు, విద్యుత్ బిల్లులు, నీటి బిల్లులు, ఇతర ప్రభుత్వ రికార్డులను భద్రపరచుకోవాలని బాధితులకు సూచించారు.బాధితుల వద్ద ఉన్న పత్రాలను పరిశీలించిన అనంతరం న్యాయపరంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తామని,అవసరమైతే హైదరాబాద్ హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని న్యాయవాదుల బృందం హామీ ఇచ్చింది....

**బాధితులతో ఫోన్‌లో మాట్లాడిన పువ్వాడ అజయ్ కుమార్....**

అనంతరం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శ్రీనివాసనగర్ బాధిత కుటుంబాలతో ఫోన్‌లో మాట్లాడారు. వారికి ధైర్యం చెబుతూ, న్యాయపరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హైదరాబాద్ హైకోర్టులో బాధితుల తరఫున వాదించేందుకు న్యాయవాదులను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.న్యాయపరమైన పోరాటానికి అయ్యే ఖర్చును తానే పూర్తిగా భరిస్తానని పువ్వాడ అజయ్ కుమార్ హామీ ఇచ్చినట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. "మీరు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. మీకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. మీ న్యాయపరమైన పోరాటానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తాం. మీ ఇళ్లను కూల్చివేయడానికి బుల్డోజర్లు వస్తే మీకు అండగా నేనే కూర్చుంటాను" అని ఆయన బాధితులకు భరోసా ఇచ్చారు....

**మానవీయ దృక్పథంతో సమస్యను పరిష్కరించాలి....**

బీఆర్ఎస్ పార్టీ మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ, శ్రీనివాసనగర్‌లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న కుటుంబాల ఇళ్లకు కూల్చివేత నోటీసులు ఇవ్వడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ సమస్యను మానవీయ దృక్పథంతో పరిశీలించాలని కోరారు.బాధితుల వాదనలు పూర్తిగా వినకుండా ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఐదు దశాబ్దాలుగా అక్కడ నివాసం ఉంటున్న కుటుంబాల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, వారి నివాస భద్రతకు, జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా చట్టబద్ధమైన పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు....

**రాజకీయంగా.. న్యాయపరంగా అండగా ఉంటాం...**

శ్రీనివాసనగర్ బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు రాజకీయంగా, న్యాయపరంగా అండగా నిలుస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.ఇళ్ల కూల్చివేత నోటీసులపై న్యాయపరమైన అంశాలను పూర్తిగా పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, స్థానిక మాజీ కార్పొరేటర్ పాలడుగు పాపారావు,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ ప్రసాద్, కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్, మలుసూరు ముక్తేశ్వరరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు మెంతుల శ్రీశైలం, యర్రా అప్పారావు, మాటూరు లక్ష్మీనారాయణ, మస్తాన్, షేక్ షకీనా, వడ్డెల్లి లెనిన్ చౌదరి, దేవరగట్ల ఈశ్వర్,మాటేటి కిరణ్, ఉస్మాన్, కుమ్మరి వెంకటేశ్వర్లు, మంగారావు,అఫ్జల్ ఇమామ్, అన్వర్, ఉదయ్, ఎస్కే జాఫర్ తదితరులు పాల్గొన్నారు.....

### 48 వ డివిజన్లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న...మాజీ కార్పొరేటర్

# తోట గోవిందమ్మ రామారావు

**ఖమ్మం సిటీ (జనం ముచ్చట):**
గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఖమ్మం నగరంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా 48వ డివిజన్ పరిధిలోని సారధి నగర్, వెంకటేశ్వర నగర్ ప్రాంతాల్లో వివిధ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద గురువారం పలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు హాజరయ్యారు. ఆయా వినాయక మండపాలను సందర్శించిన ఆయన ప్రత్యేక పూజలు నిర్వహి ంచి, స్వామివారిని





దర్శించుకున్నారు. అనం తరం కొబ్బరికాయ కొట్టి, పూలమాలతో స్వామివారికి పూజలు చేసి ఆశీస్సులు పొందారు.
అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలను వడ్డించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా తోట గోవిందమ్మ రామారావు మాట్లాడుతూ వినాయక చవితి దేశవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో ఒకటని అన్నారు. పండుగను పురస్కరించుకుని నగరంలోని ప్రతి ప్రాంతంలో ఉత్సవ కమిటీలు వినాయక మండపాలను ఏర్పాటు చేసి భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పిస్తున్నాయని తెలిపారు.
వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించడం, చిన్నారులకు సరస్వతీ పూజలు చేయించడం, భక్తులకు స్వామివారి ప్రసాదాలను అందించడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు.....
అలాగే అన్నదాన కార్యక్రమాల ద్వారా భక్తులకు అన్నప్రసాదాలను అందించడం ఎంతో సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. 48వ డివిజన్‌లోని వివిధ వినాయక మండపాల వద్ద నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం లభించడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ఉత్సవ కమిటీల సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాదాలు అందించడంతో ఆయా ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



## గిరిజనులకు న్యాయం చేసింది కేసీఆరే : లింగాల కమల్‌రాజు

**బోనకల్లు(జనం ముచ్చట):**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధపడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని జడ్పీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గిరిజనుల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు. బోనకల్లు మండల కేంద్రంలోని బోనకల్లు గ్రామంలో సర్పంచ్, ఉపసర్పంచ్ బానోత్ జ్యోతి కొండ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లింగాల కమల్‌రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు...
ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ తెలంగాణలోని గిరిజనులకు సామాజిక, రాజకీయంగా మరింత ప్రాధాన్యత కల్పించేందుకు కేసీఆర్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రత్యేకంగా గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు పెంచడం, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం వంటి నిర్ణయాలు గిరిజనుల అభివృద్ధికి, ఆత్మగౌరవానికి దోహదపడ్డాయని కమల్‌రాజు పేర్కొన్నారు. తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక పాలనలో గిరిజనులకు మరింత భాగస్వామ్యం లభించిందన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు వారి హృదయాల్లో ఆయనకు ప్రత్యేక స్థానం కల్పించాయని అన్నారు. గిరిజనుల అభివృద్ధి, హక్కులు, సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని కమల్‌రాజు తెలిపారు...
కార్యక్రమం అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గిరిజనులతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చినందుకు కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గిరిజన సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### 48వ డివిజన్‌లో ఘనంగా శ్రీ సాయి గణేష్

# ఉత్సవ కమిటీ కుంకుమ పూజ



**ఖమ్మం సిటీ(జనం ముచ్చట):**
ఖమ్మం నగరంలోని 48వ డివిజన్‌లో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 19వ వినాయకుడి వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో కార్యక్రమ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కుంకుమ పూజ కార్యక్రమానికి దాతగా అల్లె సాయి కిరణ్ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షులు



నాగళ్ల దీపక్ చౌదరి దంపతులు హాజరై శ్రీ సాయి గణేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు కుంకుమ పూజలో పాల్గొని భక్తులతో కలిసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు.....
ఈ సందర్భంగా నాగళ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ, శ్రీ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. 48వ డివిజన్‌లో ప్రతి సంవత్సరం శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ నిర్వహించడం ద్వారా కార్యక్రమానికి మరింత ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడిందని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం నాగళ్ల దీపక్ చౌదరి దంపతులను కాంగ్రెస్ డివిజన్ నాయకులు అల్లె సాయి కిరణ్, శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.. కుంకుమ పూజలో పాల్గొన్న ప్రతి మహిళకు శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక బహుమతులను అందజేశారు. నిర్వాహకులు మహిళలకు బహుమతులు అందించి సంతోషంగా పంపించారు. దీంతో కార్యక్రమంలో పాల్గొన్న మహిళల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. భక్తుల సహకారంతో మరిన్ని కార్యక్రమాలుఈ సందర్భంగా శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ 48వ డివిజన్ సభ్యులు మాట్లాడుతూ, 19వ వినాయకుడి వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సహకారంతో భవిష్యత్తులో కూడా మరిన్ని ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కుంకుమ పూజ కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతకు వేదికగా నిలిచింది. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ డివిజన్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు..

# అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తెలంగాణ

**రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**వ్యవసాయానికి ప్రాముఖ్యత.. రైతుల సంక్షేమానికి వెన్నుదన్ను**

**హరిత ఇంధన రాష్ట్రంగా తెలంగాణ**

**ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు**

**ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం**



ఖమ్మం, జనం ముచ్చట

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు స్థానిక పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, సెప్టెంబర్ 17న భారతదేశంలో అంతర్భాగంగా మారి ప్రజాస్వామ్య పాలనలోకి అడుగుపెట్టిన తెలంగాణ 1,000 రోజుల ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ప్రజాస్వామిక స్వేచ్ఛ కోసం ఉద్యమించిన యోధుల వెలకట్టలేని త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.

ప్రజా ప్రభుత్వం పూర్తి చేసుకున్న పాలనలో పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యతనిచ్చామని డిప్యూటీ సీఎం తెలిపారు.

మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో మహిళలు ఉచిత ఆర్టీసీ ప్రయాణాల ద్వారా రూ. 343.44 కోట్లు ఆదా చేసుకున్నారని వివరించారు.

రైతు భరోసా ద్వారా ఖమ్మం జిల్లాలోని 3,41,913 మంది రైతులకు రూ. 427.96 కోట్లు అందించామని, పంట రుణమాఫీ కింద 1,31,760 మంది రైతులకు రూ. 912.61 కోట్ల రుణభారం నుంచి విముక్తి కల్పించామని తెలిపారు.

గృహజ్యోతి కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 2.49 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 2030 నాటికి 20,000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే లక్ష్యంగా తెలంగాణను హరిత ఇంధన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

సీతారామ ఎత్తిపోతల పథకం, పాలేరు లింక్ కాలువ, మున్నేరు-పాలేరు లింక్ కాలువ, జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతం చేశామని తెలిపారు. ఖమ్మం నగరాన్ని వరదల నుంచి రక్షించేందుకు రూ. 525.36 కోట్లతో వరద రక్షణ గోడ నిర్మిస్తున్నామన్నారు.

జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, ఇంజినీరింగ్, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేస్తూ ఆసుపత్రులలో అత్యాధునిక వైద్య వసతులను కల్పిస్తున్నామని తెలిపారు.

జిల్లాలో తొలి దశలో 16,597 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి రూ. 491.8 కోట్ల ఆర్థిక సాయం అందించామన్నారు. అలాగే పేదలకు ప్రతి నెలా ఉచిత సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. టీ-ఐపాస్, పీఎమ్ఈజీపీ ద్వారా రూ. 577 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించి యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రతి కుటుంబ సంక్షేమం, ప్రతి ప్రాంత సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

వేడుకల్లో భాగంగా పీఎంశ్రీ జెడ్పీహెచ్ ఎస్, పందిళ్లపల్లి విద్యార్థినులు ప్రదర్శించిన ప్రజాపాలన పాట, ఎంజేపీటీబీసి, దబ్ల్యూఆర్జేసి, లంకపల్లి, దానవాయిగూడెం విద్యార్థినులు ప్రదర్శించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ పాట, టీజీఎస్డబ్ల్యుఆర్ఎస్, జేసి టేకులపల్లి విద్యార్థులు ప్రదర్శించిన పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా పాటపై నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

తెలంగాణ అమరవీరులు జర్పుల సురేష్, మీనావేణు, వెంపడి రామకృష్ణ, ఎస్కే మహమూద్ పాషా, యన్మందుల వేణుగోపాల్ ల కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు.

అనంతరం వ్యవసాయ, ఉద్యానవన, డిఆర్డిఏ, సంక్షేమం, వైద్య ఆరోగ్య, అటవీ, విద్యా, ఎస్సీ/ఎస్టీ/బిసి/మైనారిటీ సంక్షేమం, విద్యుత్, సైబర్ నేరాలు, టిజి ఆర్టీసీ, పౌరసరఫరాలు, మోడల్ స్కూల్స్ శాఖలచే ఏర్పాటుచేసిన స్టాళ్లను డిప్యూటీ సీఎం పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన వేడుకలు

ఖమ్మం సెప్టెంబర్ 17, ప్రభాత వార్త:

ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... ఎందరో మహనీయుల త్యాగఫలితం, ఎన్నో పోరాటాల స్పూర్తితో రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్ లో విలీనమైన తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవం చారిత్రాత్మకమని అన్నారు. స్వేచ్ఛ కోసం ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల గౌరవం, హక్కులు, సంక్షేమం కాపాడుతూ ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకత, సమానత్వంతో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. త్యాగధనుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి, సంక్షేమం ప్రతి గడపకు చేరేలా తెలంగాణను ప్రగతి పథంలో నడుపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య అధ్యక్షతన తొలితరం తెలంగాణ ఉద్యమకారులు నామవరపు కాంతేశ్వరరావు, అర్వపల్లి సుధాకర్, కొత్తా సీతారాములు, జహీర్ అలీ, సంగేపు వీరభద్రం, మూలగుండ్ల శ్రీహరి, కూతురు వీరన్న, కొండమీది మురళి, గట్టు మోహన్ రావు, పసుపులేటి కృష్ణమూర్తి, బొల్లేపల్లి కోటేశ్వరరావు, పాటి నర్సయ్యలను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్టీఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి

రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దేబోయిన నరసింహారావు,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు సయ్యద్ గౌస్,దొబ్బల సౌజన్య, వేజండ్ల సాయి కుమార్, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, విప్లవ కుమార్,జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, కిలారు అనిల్ కుమార్, బచ్చలకూర నాగరాజు, మూడుముంతల గంగరాజు యాదవ్, కొట్టే రాజశేఖర్,పాటి నర్సయ్య, దామా స్వరూప,జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్దన్,

కిలారు వెంకట రమణ, వేల్పుల మురళి, ఖాజా మురళి, ఏలూరి రవికుమార్ నగర కాంగ్రెస్ నాయకులు గద్దం వెంకయ్య,వెంకటరావు నాయక్, రజి భాయ్, కోనేటి నారాయణ,మదారి సైదారావు,మిల్కీ రాజు,భిక్షపతి రాథోడ్, లాల్ సింగ్,కాశీని శ్రీనివాస్, సుకన్య, బడే మియా, జాని,సందీప్, పంది రాజు గౌడ్, దుర్గ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అసమాన తల సమాజాన్ని అసాధారణ త్యాగాలతో మార్చాలి : పోటు రంగారావు

ఖమ్మం, జనం ముచ్చట

ప్రపంచంలో అసమానతలు పెరిగిపోయి ప్రజలు అనేక నిరుద్యోగము అధిక ధరలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీటన్నిటికీ కారణమైన పాలకులు అనుసరిస్తున్న పెట్టుబడి దారి కార్పొరేట్ దోపిడీ విధానాలపై కార్మిక వర్గం అన్ని వర్గాల ప్రజలు పోరాటాలు నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ మాసులైన్ రాష్ట్ర కార్యదర్శి పోటురంగారావు పిలుపునిచ్చారు. గురువారం నిజాంబాద్ జిల్లాలో సిరికొండ మండలం గట్మోలు గ్రామంలో పార్టీ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులురాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి కృష్ణ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా రాజకీయ భూగోళం- జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు పోటు రంగారావు హాజరై పాల్గొని ప్రసంగిస్తూ, దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక సంక్షేమం పేరిట 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి, కార్మిక హక్కులను కాలరాచివేసిందని కార్మికులను కట్టు బానిసలుగా యాజమాన్యాలకు లాభాలు చేకూర్చే వారిగా తయారుచేసినారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్మనీలోహిట్లర్ కు రచయితలు, ఉద్యోగులు, మధ్య తరగతి వర్గాలు మద్దతు తెలిపినందున నిరంకుశ విధానాలతో ప్రజల పైన ఆర్థిక,రాజకీయ సంక్షోభాలను పక్కదారులు పట్టించడానికి ఫాసిస్ట్ విధానాలు రుద్ది ప్రజలను ఊ చకోతకోశారని, నేడు భారతదేశంలో కూడా, బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులు ప్రజల మధ్య చీలికలు తీసుకొచ్చే మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ఫాసిస్టు విధానాలను అమలు చేస్తున్న తరంలో ఉద్యోగులు మరి తదిత వర్గాలు వారికి మద్దతు ఇవ్వటం, జై శ్రీరామ్ తో పలకరించుకోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్యలో రాముని ఆలయం నిర్మాణంలో ఆర్ఎస్ఎస్,బి జె పి,బజరంగ్ దళ్,విశ్వహిందూ పరిషత్తు కార్యకర్తలు 2000 కోట్ల రూపాయలను అవినీతి చేశారని దానిమీద సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులైన వారిని కఠినంగా గా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మహికో, కార్గిల్ కంపెనీలు వ్యవసాయ రంగాన్ని కబలించడానికి మోడీ ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చి సహకరిస్తుందని ఆయన విమర్శించారు. కౌలు రైతులు 22 లక్షల మంది తెలంగాణలో ఉన్నారని,వారు గిట్టుబాటు ధరలు లేకపోవడం వలన ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరానికి 5 లక్షల మంది వ్యవసాయ రంగం నుండి గెంటివేయబడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో గౌతమ్ ఆధానీ వ్యాపారం కూల్ డ్రింక్స్, మంచినీళ్లు, ఐటి రంగం, రోడ్లు,బొగ్గు మొదలైన వాటిల్లో165దేశాల్లో వ్యాపారాలు చేస్తూ, లక్షల కోట్ల రూపాయలు సంపాదించాడని, 1500 రెట్లు గౌతం అదాని సంపద పెరిగిందని మోడీ అండదండలు మెండుగా ఉన్నాయని ఆయన విమర్శించారు. షాపూర్ మిస్త్రి ఐ టీ రంగం మీద పట్టు సంపాదించాడ ని కార్మికుల శ్రమ శక్తి తో సంపాదించాడనిఆయన అన్నారు. పెట్టు బడి దారి విధానం ధనవంతులవైపు ఉంటుందని, భారతదేశంలో పెట్టుబడిదారీ విధానం అమలవుతుందని దానికి వ్యతిరేకంగా ప్రజల పోరాడాలని ప్రజల పిలుపునిచ్చారు.